**Namaste Telangana**

# వైద్యశాఖలో 21 ఖాళీల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థికశాఖ

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** రాష్ట్రంలో కొలువుల భర్తీ ప్రక్రియను తెలంగాణ సర్కార్ మరింత వేగవంతంగా ముందుకు తీసుకువెళ్తున్నది. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమశాఖలో 21 పోస్టుల భర్తీకి తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఆర్థికశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ విభాగంలో ఈ ఖాళీల భర్తీ జరుగనున్నది. ఈ ఖాళీల భర్తీకి కోసం టీఎస్‌పీఎస్సీ త్వరలో నోటిఫికేషన్ విడుదల చేయనున్నది. ఈ ఖాళీలలో 10 ఫుడ్ ఇన్స్‌పెక్టర్లు, 5 జూనియర్ అనలిస్టులు, 3 ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ 2, ఒక ఫార్మాసిస్ట్ గ్రేడ్ 2, రెండు ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయి.